అక్టోబర్ 12, 2017.

**<u>ది అనంతపూర్ కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు లిమిటెడ్, అనంతపురము, ఆంధ్రప్రదేశ్ పై జరిమానా విధింపు.</u>**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 47A(1) (b) మరియు సెక్షన్ 46 (4) **(కోఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) నిబంధనల ప్రకారం, రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా తమకు దఖలుపరచబడిన ఆధికారాలతో** ది **అనంతపూర్ కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు లిమిటెడ్, అనంతపురము, ఆంధ్రప్రదేశ్** పై రూ. 50,000/- (యాభైవేల రూపాయలు) నగదు జరిమానా విధించింది. డైరెక్టర్స్ మరియు వారి బంధువులకు లోన్స్ మరియు అడ్వాన్సులకు సంబంధించి రిజర్వు బ్యాంకు ఆదేశాలు మరియు నిబంధనలు ఆ అర్బన్ బ్యాంకు ఉల్లంఘించినందులకు, ఈ జరిమానా విధించడం జరిగింది.

2. రిజర్వు బ్యాంకు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు బ్యాంకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చినది. నిజానిజాలు మరియు మౌఖిక వినతి పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినవై, అవి నగదు జరిమానా విధించదగినవేనని, రిజర్వు బ్యాంకు నిర్ధారణకు వచ్చినది.

అజిత్ ప్రసాద్
అసిస్టెంట్ అడ్వైజర్

ప్రెస్ రిలీజ్: 2017-2018/1019